# పోలింగ్ ప్రశాంతం

- ఇబ్రహీంపేటలో ఓటేసిన ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్
- బోయగూడెంలో ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి
- సత్యంపాడులో ఓటేసిన ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్
- ఓటు వేసేందుకు క్యూ లైన్లలో బారులు దీరిన ఓటర్లు
- హిల్‌కాలనీలో మొరాయించిన ఈవీఎం

హాలియా, నవంబర్ 30: నియోజకవర్గంలో గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5గంటల వరకు సాగింది. అనుముల మండలం ఇబ్రహీంపేట ఎమ్మెల్యే నోముల భగత్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటేశారు. ఎలాంటి సంఘటనలు జరగకపోవడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. చివరి సమయంలో ఓటేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు.

### 48 పోలింగ్ కేంద్రాల్లో...

త్రిపురారం: మండలంలోని 32 గ్రామాల్లో 48 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం నుంచే ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పో లింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. మండలంలోని సత్యంపాడులో ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ కుటుంబసభ్యులతో కలిసి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దదేవులపల్లి, నర్లకంటివారిగూడెం, బాబుసాయిపేట, త్రిపురారం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ సందర్శించారు. పోలింగ్ సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే సతీమణి నోముల భవాని కూడా మండలంలోని సత్యనారాయణపురం, అంజనపల్లి, నీలాయగూడెం, రాగడప, కాపువారిగూడెం, కుంకుడుచెట్టుతండా తదితర గ్రామాలను సందర్శించారు. వృద్ధులు, మహిళలు తమ ఓటు హక్కును విని యోగించుకోవడానికి పురుషుల కంటే ఎక్కువగా ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఉన్న మహిళ పోలిం గ్ కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో ఓట్లు వేశామని మహిళలు తెలిపారు.

### 57.69 శాతం ఓటింగ్

నందికొండ: నందికొండ మున్సిపాలిటీలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ప్రారంభంలో హిల్‌కాలనీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 103 పోలింగ్ బూత్‌లో ఈవీఎం కొద్ది సేపు మొరాయించింది. పైలాన్‌కాలనీలో 6230 గాను 3835, హిల్‌కాలనీలో 7075 గాను 3841మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. నందికొండ మున్సిపాలిటీలో 14 బూత్‌లలో పోలింగ్ లలో 57.69 శాతం ఓటింగ్ నమోదైంది.

### సాయంత్రం 6.30గంటల వరకు పోలింగ్

తిరుమలగిరి(సాగర్): మండలంలోని పెద్దబాయి తండా, పిల్లిగుండ్లతండా, గోడుమడక, తిరుమలగిరి గ్రామాల్లో సాయంత్రం 6.30గంటల వరకు పోలింగ్ కొనసాగింది. బోయగూడెంలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. అనంతరం ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



త్రిపురారం: పెద్దదేవులపల్లిలో ఓటర్లకు నమస్కరిస్తున్న నోముల భగత్‌కుమార్



త్రిపురారం: వస్త్రాంతండాలో ఓటు వేసేందుకు వస్తున్న వృద్ధులు



నిడమనూరు: గుంటిపల్లిలో ఓటేసేందుకు బారులు దీరిన ఓటర్లు



త్రిపురారం: మాటూరులో ఓటు హక్కును వినియోగించుకున్న దివ్యాంగులు



హాలియాలో దివ్యాంగుడితో ఓటు వేయిస్తున్న పోలింగ్ సిబ్బంది



నిడమనూరులో ఓటేసేందుకు వచ్చిన 85 ఏండ్ల వృద్ధురాలిని వీల్ చైర్‌లో తీసుకువస్తున్న ఎన్నికల సిబ్బంది



గుర్రంపోడ్‌లోని 7వ బూత్‌లో రాత్రి 7:30 వరకు కొనసాగిన పోలింగ్



త్రిపురారం: వస్త్రాంతండాలో ఓటేసిన శతాధిక వృద్ధురాలు



నందికొండలో మొదటి సారి ఓటేసిన యువతులు



తిరుమలగిరి(సాగర్): పిల్లిగుండ్లతండాలో క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు



గుర్రంపోడ్‌లో దివ్యాంగురాలిని ఓటు వేయించడానికి తీసుకెళ్తున్న పోలింగ్ సిబ్బంది



హాలియా: అనుముల గ్రామంలో బారులు దీరిన మహిళా ఓటర్లు



తిరుమలగిరి(సాగర్): కొంపెల్లిలో ఓటేసిన ఎన్‌ఆర్‌ఐ శ్రీనివాస్‌యాదవ్



తిరుమలగిరి(సాగర్): బట్టువెంకన్న తండాలో తొలిసారి ఓటేసిన యువతి